వృద్ధులకు అన్నదానం..

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురు పల్లిలోని శ్రీ బాపూజీ వృద్ధ ఆశ్రమంలో శాశ్వత అన్నదాన పథకంలో భాగంగా సోమవారం నాడు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విజయ నగరం పట్టణానికి చెందిన దంతులూరి కృష్ణమూర్తి రాజు ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు దంతులూరి శ్రీపతి వర్మ శాశ్వత అన్నదాన పథకానికి తన వంతు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఆయన తనయుడు దంతులూరి రవి కిరణ్ వర్మ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ అన్న దానం అందజే యడంతో పాటు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు కే. లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగారావు, శ్రీరాములు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఏపీఎస్ఆర్టీసీలో పని చేసి రిటైర్ అయిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా విజయనగరం ఆర్టీసీ డిపో గేటు వద్ద ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం జోగారావు, బి.శ్రీరాములు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆర్టీసీలో పని చేసే రిటైర్ అయిన కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు కావస్తున్న రిటైరైన ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించ లేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పెన్షన్లను ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు ఇచ్చేలా చూడాలన్నారు. గతంలో పనిచేసిన కార్మికులందరికీ వైట్ రేషన్ కార్డ్ సదుపాయం కల్పించి ప్రభుత్వ పథకాలు అమలయ్యాలా చూడాలన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులు ఎస్ రంగరాజు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులందరికీ సొంత ఇల్లు కూడా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు న్యాయం చేయాలి : వ్యవసాయ కార్మిక సంఘం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వ్యవసాయ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కండిపల్లి భీముడు, పురం అప్పారావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు ఇప్పటికీ మూడు నెలల

నుండి బిల్లులు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. కార్మికుల పనిచేస్తున్న ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వేసవికాలం సందర్భంగా కార్మికులకు మజ్జిగ పంపిణీ చేయా లన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 700 రూపాయలు కూలీ పెంచి, 200 రోజులు పని కల్పించాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో సమావేశాలు జరపాలన్నారు. చేసిన పనికి పేస్లిప్ లు ఇచ్చి పోస్ట్ ఆఫీస్ ద్వారా బిల్లులు చెల్లించాలన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు.

ఎమ్మెల్సీగా గ్రీష్మ ఎంపిక పట్ల సర్వత్రా హర్షం

విశాలాంధ్ర - వంగర : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎస్సీ యువత కోటాలోగా ఎంపిక కావటం పట్ల సర్వత్రా కూటమి శ్రేణులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహిళల అభ్యున్నతికి, పిల్లలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చిన ఆమె ఇంత వరకూ ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ నూతన చైర్‌పర్సన్ కావలి గీష్మ పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఆమె కు టీడీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక చేయటం పట్ల నియోజక వర్గ టీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ పైల వెంకట రమణ, తెలుగు దేశం పార్టీ వంగర నాయకులు జి కే. నాయుడు, వైకుంఠ రావు, అప్పల నాయుడు, జి.కే నాయుడు, తదితర దేశం పార్టీ సీనియర్ నేతలు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. గ్రీష్మా పార్టీకి ఎనలేని సేవ చేసినందుకే ఆమెకు టీడీపీ అధిష్టానం తగిన గుర్తింపు ఇచ్చిందని చెప్పక తప్పదు. గ్రీష్మ తల్లి టీడీపీ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ మంత్రిగా, ఉమ్మడి ఆంధ్ర స్పీకర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. ఇప్పటికీ ఆమె పార్టీకి ఎనలేని సేవలు మీఅందిస్తూ వస్తున్నారు.

12న మహాధర్నాకు తరలిరండి

విశాలాంధ్ర - కొత్తవలస : ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై ఈనెల 12న విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహించనున్న మహా ధర్నాకు అందరూ తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు విజయ నగరం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం కొత్తవలస మండలంలోని పలు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును వ్యతి రేకిస్తూ చేపట్టబోయే ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తౌడు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ఏపీ రాష్ట్ర పంచాయతీ కార్య దర్శుల సంఘం జాయింట్ సెక్రటరీగా లెంక తౌడు ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికల్లో

ఆయనను ఎన్నుకున్నారు. తౌడు ప్రస్తుతం నెల్లిమర్ల మండలం కొండగుంపాం పంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే నెల్లిమర్ల మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన తౌడును ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఈవోపీఆర్డీ శంకర జగ న్నాథం, కార్యాలయ ఏఓ సుదర్శనం, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి బంగార్రాజు అభినందించారు.

మండల పీహెచ్‌లో ఉచిత నేత్ర శిబిరం

విశాలాంధ్ర - తెర్లాం : బుధవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలిలో జిల్లా అంధత్వం నివారణ సంస్థ విజయనగరం సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం వసతి సహకారంతో ఉచిత కంటి శిబిరం కలదు. కంటి శుక్లాలు మరియు ఇతర కంటి సమస్యలు ఉన్నవారు ఒరిజినల్ ఆధార్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు తీసుకొని రావలెను. కంటి శుక్లాలు మరియు ఇతర కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి వెంటనే పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం నకు తీసుకొని పోవుదురు. ఈ అవకాశంను పెరుమాలి పరిసర ప్రజలు ఉపయోగించు కోవలెనని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి డాక్టర్. ఎస్. వెంకటేష్, ఆఫ్తాల్మిక్ అధికారి ఏడ్. వసంతరావు తెలిపారు.

బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్, సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 37 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 11, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, మోసాలకు పాల్పడినట్లు 10, ఇతర అంశాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్సీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

'యువత పోరు' విజయవంతం చేయండి

విశాలంగా - డెంకాడ : ఈ నెల 12వ తేదీన వైయస్ఆర్‌సిపి ఆధ్వర్యంలలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు సోమవారం డెంకాడ మండలం చింతల వలస గ్రామంలో యువత పోరు పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా మాజీ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగళం వ్యక్తం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారని, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిల పరిపాలనలో ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా రాష్ట్రంలో లక్షలాది విద్యార్థులు లబ్ధి పొందారని తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 9 నెలలుగా ఉన్న వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ పథకాలకు 4600 కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి నాయకులు చెప్పిన హామీ నిరుద్యోగ భృతి 3000 రూపాయలుఅర్హులైన అందరికీ అమలు చేయాలని, కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీ ఉదయం 9:30 నిమిషాలకు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకలెక్టర్ కు వైఎస్ఆర్సిపి నాయకులు వినతి పత్రం ఇవ్వనున్నట్టు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డెంకాడ మండల వైస్ ఎంపిపి శ్రీ పిన్నింటి తమ్మినాయుడు జిల్లా పార్టీ అంగన్వాడీ విభాగం అధ్యక్షులు పతివాడ కృష్ణవేణి సర్పంచులు కోటినాయుడు లెంక లక్ష్మణ్‌రావు, బుడుమూరు రమాదేవి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం : రౌతు కామనాయుడు

విశాలాంధ్ర - చీపురుపల్లి : కూటమి పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని చీపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు అన్నారు. చీపురుపల్లి పట్టణంలోని శివ కోవెల వీధిలో సోమవారం నాడు ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఆయన శంకుస్థాపన చేశారు. చీపురుపల్లి శాసన సభ సభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు చీపురుపల్లి మండలం చీపురుపల్లి టౌన్‌లో శివాలయం వీధిలో 8 లక్షల రూపాయలు వ్యయంతో ప్రభుత్వం సిసి రోడ్డు నిర్మాణమునకు నిధులు మంజూరు చేయడం హర్షినియమన్నారు. గ్రామాల వారీగా మౌలిక వసతులు కల్పన కొరకు కూటమి ప్రభుత్వం నిర్విరామ కృషి జరుపుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ పార్లమెంటరీ మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి ఆర్తి సాహు, తెలుగుదేశం పార్టీ టౌన్ మాజీ అధ్యక్షులు రౌతు నారాయణరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టులు దుర్మార్గం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : అంగన్వాడీల అక్రమ అరెస్ట్, గృహ నిర్బంధం దుర్మార్గమని సి ఐ టి యు నాయకులు కిల్లంపల్లి రామారావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు ఛలో అమరావతి కార్యక్రమం కి వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేసి, గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమన్నారు.ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లకు గ్రాడ్యూటీ 1,40,000,హెల్పర్లకు 60000వేలు ప్రభుత్వం ఇవ్వాలని, గత ప్రభుత్వం లో జీఓ ఇచ్చారని కాని రాతపూర్వకంగా అధికారుల వద్ద ఒప్పందం జరిగిందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం మోస పూరిత జీవో ఇవ్వడం దారుణమన్నారు. అంతే కాకుండా ఎన్నికల సమయంలో టీడిపి అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వారిని అక్రమంగా అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. అదే విధంగా పోలీసులతో అంగన్వాడీ లను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా సెక్టార్ మీటింగు నిర్వహించడం, గృహ నిర్బంధం వంటి చర్యలకు బయపడరని సమస్యలు పరిష్కారం కోసం మరింత ఆందోళన చేస్తారని హెచ్చరించారు. గతంలో అంగన్వాడీలమీద టీడిపి ప్రభుత్వం చేసిన దాడి మరిచి పోలేదని తగిన బుద్ధి చెబుతారని సిఐటియు నాయకులు రామారావు గుర్తు చేశారు.

గుర్ల గెడ్డ మినీ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి

టీడీపీ మండల అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు

విశాలాంధ్ర - మెంటాడ : గుర్ల గెడ్డ మినీ ప్రాజెక్ట్ పూర్తి అవుతే తద్వారా చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించి సుమారు ఎనిమిది వేల ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని తద్వారా రైతులు బాగుపడతారని అందుచేత గుర్ల గెడ్డ మినీ ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని సోమవారం టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, రైతులతో స్థానిక తహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వెంకట్రావు మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం 4. 28 కోట్ల బడ్జెట్ తో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించారని నేటికీ ఆ పను లు పూర్తి కాకపోవడం బాధాకర విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. 8 వేల ఎకరాలకు సాగునీరు అందించవలసి ఉండగా కేవలం 2,900 ఎకరాలకు సాగునీరు అందించటానికి ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు చుట్టుప్రక్కల ఉన్న పది గ్రామాలు కేవలం దళిత గిరిజన వర్గాలకు చెందిన భూములే ఉన్నాయని తెలిపారు . కోట్లాది రూపాయలతో కట్టిన ఆక్విడెక్స్ పిల్లర్స్ కూలిపోయి , తవ్విన కాలువలు పూడికి పోయి చుక్క నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి తాగునీరు, సాగునీరు సదుపాయం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గెద్ద అన్నవరం, గొర్లె ముసలి నాయుడు, రెడ్డి ఆదినారాయణ, చొక్కాకు సన్యాసి నాయుడు గొర్లె సన్యాసి రావు శరకాన రామునాయుడు రెడ్డి ఎర్నాయుడు, రెడ్డి రాజప్పల నాయుడు, రాకోటి రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర - దత్తిరాజేరు : కోరపు కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ పి.స్రవంతి మరియు డాక్టర్ కే.రఘు ఆధ్వర్యంలో 25 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య, బీపీ షుగర్ తనిఖీలు, రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య విద్యలో భాగంగా గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు ఆకుకూరలు, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు, పాలు తీసుకోవాలని అన్నారు. మరియు సరైన విశ్రాంతి, ఎనిమిది గంటల నిద్ర ప్రశాంతంగా ఉండాలని, ఎప్పటి కప్పుడు వైద్య సలహాలు, తనిఖీలు తీసుకోవడం వలన తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డను పొందడం అదేవిధంగా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసారు. అందులో భాగంగా ఎస్ చింతలవలస గ్రామానికి చెందిన సాయిరాం భక్తులు గర్భిణీ లకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డివి గిరిబాబు, ఎంపిహెచ్ఓ, బి మురళి సిహెచ్ వోలు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో విజయవాడకు మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ నేడు విజయవాడలో జరగనున్న చలో విజయవాడ కార్యక్రమానికి సోమవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రంగరాజు జె కామేష్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడకు బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఇన్ని రోజులైనా ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన మున్సిపల్ కార్మికులకు ఎన్నడూ అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు చెల్లింపు ,పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకు పూర్తి బాధ్యతలు ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు కంపెనీ ఏజెన్సీలకు అప్పచెప్పోద్దన్నారు. ఔట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మూడు సంవత్సరములుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ మూడు డి ఏ లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు వెంటనే పనులు కల్పించాలని, జీవో నెంబర్ 151 ప్రకారం సూపర్వైజర్లకు జీవో అమలు చేసిన నాటి నుండి వారికి వేతనాలు పెంచుతూ ఏరియర్స్ ఇవ్వాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని, ఇంజనీరింగ్, పారిశుద్ధ సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా చూడాలన్నారు. రిటైర్ అయిన కాంట్రాక్ట్ కార్మికులకు 75 వేల రూపాయలు గ్రా ట్యూటీ, పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో, దలై శీను, కళ్యాణ శీను, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి

విశాలాంధ్ర - రాజాం : ఈ రోజు విజయనగరం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ రాజాం శ్రీశ్రీశ్రీ పైడితల్లి పోలిపల్లి అమ్మవారి జాతర సందర్భంగా రాజాం విచ్చేసిన అధ్యక్షులు వారికి రాజాం భాజాప సభ్యులు ఘన స్వాగతం పలికారు జిల్లా అధ్యక్షులు అమ్మవారిని దర్శించు కోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటగి నారాయణ రావు రాజాం బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ జొన్నాడ రంజిత్ పార్టీ విస్తారక్ వేమకోటి గిరిబాబు సీనియర్ నాయకులు జి.నాగరాజు ఎస్.రమణ నాయుడు, సిహెచ్.సత్యనారాయణ కె. సత్యనారాయణ ఎం. ఉదయ్ కుమార్. ఉండి వీరభద్ర 20 వార్డ్ నాయకురాలు యందవ కుమారి పి. శ్రీదేవి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

'యువత పోరు'ను విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - కొత్తవలస : వైసీపీ అధినేత జగన్ తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని ఉద్దేశించి శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే, ఎస్. కోట నియోజకవర్గ ఇంచార్జ్ కడు బండి శ్రీనివాసరావు సోమవారం కొత్తవలస

క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో కూటమి ప్రభుత్వం గోర విఫలం చెందారన్నారు. విద్యార్థులకి 3సంవత్సరాల ఫీజు రీయంబర్స్మెంట్, వసతి దీవేన బకాయలు తక్షణమే విడుదల చేయాలని, విద్యార్ధుల పక్షాన ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే యువత పోరు కార్యక్రమానికీ నియోజకవర్గంలో ఉన్న వైసీపీ శ్రేణులు, విద్యార్థులు పాల్గోని వియవంతం చేయాలని ఆయన కోరారు. అనతరం వైఎస్ఆర్సీపీ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో యువత పోరు పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, ఎస్.కోట జడ్పిటిసి మమ్ములూరి వెంకటలక్ష్మి, ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు, దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, మోపాడ కుమార్, మమ్ములూరి జగన్నాథం, మాజీ ఎంపీపీ గోరపల్లి శివ, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, అడపా ఈశ్వరరావు, జేసీస్ ఇంచార్జ్ బొంతల వెంకట్రావు, యడ్ల కిషోర్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు వాకాడ సతీష్, చింతలపాలెం వల్లా భీష్మ,ఆవాల సత్యనారాయణ, బోకం అప్పారావు, నౌడు శ్రీను, బెహరా వరహాలు, దాడి శ్రీను, తూర్పాటి అప్పలరాజు, కర్రి దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం : ఎంపీపీ సుధారాణి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు నిర్వహిస్తున్న క్రాష్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 10 నుంచి ఏప్రిల్ 26వ తేది వరకూ తాగునీటి బోర్లకు మరమ్మతులు చేపట్టడానికి క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యులు అంబళ్ల శ్రీరాముల నాయుడు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఏఓ సుదర్శనం, తంగుడుబిల్లి ఎంపీటీసీ సభ్యుడు చందక చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీఓకు వినతి

విశాలాంధ్ర - గుర్ల : మండలంలోని ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడి తగ్గించాలంటూ ఎంపీడీవో శేషుబాబు గారికి సోమవారం వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు కెళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు సమస్యలు తెలిపారు. కార్యదర్శులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి, గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ సర్వీసులు పనిభారం తగ్గించాలని ప్రభుత్వానికి తెలపాలన్నారు.

మెంటాడ : వివిధ రకాల యాప్‌లతో, సర్వర్ సరిగా పనిచేయక పోవడంతో సకాలంలో పనులు పూర్తి చేయాలనె ఆదేశాలకు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నామని పని భారం తగ్గించాలని సోమవారం ఎంపీడీవో భానుమూర్తిని కలిసి వినత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఎల్ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి జి కృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

'యువత పోరు' కార్యక్రమం విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : జిల్లా కేంద్రంలో 12వ తేదీన చేపట్టనున్న యువత పోరు కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను, అలానే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా,వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ న యువత పోరు కార్యక్రమం చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్



జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు విజయ నగరం జిల్లా కేంద్రంలో ఈ నెల 12న భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు గోడపత్రికలను పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే శంబంగి ఆవిష్కరించారు. నియోజకవర్గం బొబ్బిలి, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల యువత పోరు కార్య క్రమానికి వైసీపీ శ్రేణులకు నిరుద్యోగ యువతీ యువకులను, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని తెలిపారు. 12న ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా కేంద్రంలో వైయస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై భారీ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్కు మెమోరాండం సమర్పించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినం సందర్భంగా పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకి జండా ఆవిష్క రణ కార్యక్రమం చేపడుతున్నామని అనంతరం విజయనగరం జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు సమక్షంలో జరుగుతున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు హాజరై యువత పోరు కార్యక్రమాన్ని చేపడతామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాల నాయు డు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు చోడగంజి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు తూముల భాస్కర రావు, జిల్లా ప్రచార కార్యదర్శి బొద్దల సత్య నారా యణ, జేసీఎస్ కన్వీనర్లు రేజేటి ఈశ్వరరావు, తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తరావిల్లిలో రెండు పురిళ్లు దగ్ధం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండల ంలో ఉత్తర విల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరిల్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గొర్లి శ్రీరాములు, చాపెన గౌరమ్మ లకు చెందిన పూరీలు సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమయ్యాయి. అనూహ్యంగా జరిగిన పరిణామంతో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వీరికి తక్షణ సహాయంగా మండల రెవెన్యూ తహసిల్దార్ అజూ రఫీ జాన్ ఆధ్వర్యంలో 10 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓకి వినతి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీడీఓ రామకృష్ణ రాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రకాల సర్వేలు చేపట్టాలని ఇబ్బంది పెడుతోందన్నారు. సెలవు దినాల్లో కూడా పనులు అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల ఒత్తిడితో తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నామని కార్యదర్శులు ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు లెంక తౌడు, ప్రధాన కార్యదర్శి కె బంగార్రాజు, వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ విజయనగరం జిల్లా నూతన అధ్యక్షురాలిగా పెంటపాటి రుక్మిణి నియామకం

విశాలాంధ్ర - విజయనగరం : కంటోన్మెంట్ : దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షురాలిగా ప్రముఖ న్యాయవాది పెంటపాటి రుక్మిణిని నియమించి నట్లు జాతీయ చైర్మన్ బి.వెంకటేశ్వర్ రాజు తెలియచేసారు. సీనియర్ న్యాయవాది అయిన రుక్మిణి గారు ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు బాధిత మహిళలకు సంబంధించిన కేసులలో ఒక న్యాయవాదిగా వారికి సలహా సహకారాలు అందించడం జరిగిందని వెంకటేశ్వర రాజు అన్నారు. ఇకపై విజయనగరం జిల్లాలో ఎలాంటి మహిళా సమస్యలు ఉన్న వెంటనే స్పందించి వారికి తగు న్యాయం చేయాలని సూచించారు. నూతన అధ్యక్షురాలు రుక్మిణి మాట్లాడుతు.. తనపై పూర్తి నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు చైర్మన్ గారికి, జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి గారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో బాధిత మహిళలకి అండదండగా వుంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. జిల్లాలో అన్నీ నియోజక వర్గాల్లో, అన్నీ మండలాల్లో కమిటీలు నియమిస్తున్నట్లు ఆమె చెప్పారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర - కొత్తవలస : సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో గల ఆమె విగ్రహం వద్ద సోమవారం కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంత రావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లా డుతూ స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి పూలే అని కొనియాడారు. ఆమె సేవలు దేశానికి ఆదర్శ ప్రాయమని అన్నారు. ముందుగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. కార్యక్రమంలో డిటి పి.హరి కుమార్, ఆర్ఐ రాజేష్, విఆర్ఓలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో సోమవారం బుధ రాయవలస గ్రామంలో శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రముఖ వైద్య నిపుణులు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్త్రీలకు సంబంధించి లాప్రోస్కోపిక్ వైద్యులు కె సింధూరి, చెవి ముక్కు గొంతు (ఈఎన్టీ)కి సంబంధించిన వైద్యులు సతీష్ రెడ్డి సత్తి, మరియు జనరల్ కి సంబంధించి వైద్యులు కిషోర్ శిబిరంలో చికిత్సను అందించారు. 85 మంది ఓ.పి.కి హాజరయ్యారు. వీరికి ఉచిత వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త బాలి మహేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రస్తాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో ఉత్తరవల్లిలో రస్తా ఆక్రమణకు గురైందని, తక్షణమే సర్వే చేసి రాస్తాకు సరిహద్దులు ఏర్పాటు చేయాల్సిందిగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మండల సత్యనారాయణ గ్రామ ప్రజలు పెద్దలు సోమవారం మండల రెవెన్యూ తహసిల్దార్ అజు రఫీ జాన్ కి ఫిర్యాదు చేశారు. ఈ రస్తా సర్వేనెంబర్ 69-1,63-1 లో ఉందని, పొలంలోకి వెళ్లాలంటే ఈ సర్వే నంబర్లు ఉన్న రస్తాను తక్షణమే ఆక్రమణ తొలగించాల్సిందిగా ఉత్తరావల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

134 రోజుల్లోనే పోక్సో నిందితుడికి 25 సం.ల కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో అక్టోబరు 27న నమోదైన పోక్సో కేసులో నిందితుడు గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామానికి చెందిన విసినిగిరి రవి (31సం.లు)కి 134 రోజుల్లోనే పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 25సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/-లు జరిమానా విధిస్తూ మార్చి 10న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కొటారుబిల్లి వద్ద అక్టోబరు 27, 2024న జరిగిన ఒక శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకుగాను అనకాపల్లికి చెందిన ఫిర్యాది మరియు ఇతర కుటుంబ సభ్యులు హాజరుకాగా, నిందితుడు గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామానికి చెందిన విసినిగిరి రవి (31సం.లు) మూడు న్నర సం.ల వయస్సు కలిగిన మైనరు బాలికను టింబరు డిపో వెనుకకు తీసుకొని వెళ్ళి, లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై మహిళా పోలీసు స్టేషనులో ఎస్ఐ ఎన్.పద్మావతి క్రైం నంబరు 90/2024 సెక్షన్స్ 65 (2) బి.ఎన్.ఎస్. మరియు సెక్షన్ 6 ఆర్/డబ్ల్యు 5 (ఎం) పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని కొద్ది గంటల్లోనే అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసి, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టారన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో ఈ కేసులో నిందితుడు కఠినంగా శిక్షింపబడాలన్న ఉద్దేశ్యంతో కేసు ట్రయలు కేవలం 134 రోజుల్లోనే పూర్తి చేసారన్నారు. ఈ కేసు నమోదు ట్రయల్ నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో సాక్ష్యులను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టడం, పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్ట ఖజానారావు పోలీసు వారి తరుపున వాదనలు బలంగా వినిపించడంతో, నిందితుడు విసినిగిరి రవి (31 సం.లు)పై నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు శ్రీమతి కె.నాగమణి గారు నిందితుడికి 25సం.లు కఠిన కారాగారం, రూ.10,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా దర్యాప్తు చేయుటలోను, సాక్షులను ప్రవేశ పెట్టుటలోను క్రియాశీలకంగా పని చేసిన విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహ మూర్తి, ఎఎస్ఐ బి.శ్రీనివాసరావు, హెచ్.సి. కే.అప్పల నాయుడు, సి.ఎం.ఎస్. హెచ్ సి సిహెచ్.రామకృష్ణ, కానిస్టేబులు జి.సూరపు నాయుడు, కే.గోవింద, ఎస్.సతీష్, పి.రమేష్, కే.మాధవి లను జిల్లా ఎస్పీవకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.

అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధంపై కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్ : అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో శాంతియుతంగా ధర్నాకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అను బంధ సంఘం) పిలుపునిస్తే అత్యంత నియంత్రత్వంగా అంగన్వాడీల ఇళ్ళకెళ్లి నిర్బంధించిందని, రైల్వే స్టేషన్‌లో, మార్గమధ్యంలో అరెస్టులు చేసి, విజయవాడ ఎవరు వెళ్లకుండా ఈరోజు బలవంతంగా సెక్టార్ మీటింగ్ లు జరపాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించడం ద్వారా అంగన్వాడీలపై తీవ్ర ఒత్తిడి తేవాలని ప్రభుత్వం భావించడం అత్యంత దుర్మార్గమని ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బి పైడ్రాజు, ఎస్ అనసూయ తెలిపారు. ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు విజయవాడ వెళ్లారని తెలిపారు. అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాన్ని నిరసిస్తూ సెక్టార్ మీటింగ్ల ను బహిష్కరించి సోమవారం పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత గా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గత ప్రభుత్వాధికారులతో జరిగిన రాతపూర్వక ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని కోరుతూ విజయవాడలో ధర్నాకు వెళ్ళనివ్వకుండా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అంగన్వాడీలకు తీపి కబురు అని చెప్పి మోసపూరిత గ్రాట్యూటీ జీఓ ఇచ్చారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలోనే ఈ జీవో ఇచ్చారని, అందుకు యూనియన్ అంగీకరించక పోవడంతో టీచర్ కు 1,40,000, హెల్పర్ కు 60000 గ్రాట్యూటీ చెల్లించే విధంగా అధికారులతో ఒప్పందం కుదిరిందని, ఈ ఒప్పందం ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం రిటైర్మెంట్ నాటికి చివరి జీతం లో సగం పెన్షన్ గా ఇవ్వాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26000 /-, మట్టి ఖర్చులు 20,000/-, అమలు చేయాలని, ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు, బిల్లులు, అద్దెలు పెంచాలని డిమాండ్ చేశారు.లేదంటే సమ్మెకు కూడా వెనకాడబోమని తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ బాబు గ్యారెంటీలకు ఏ షూరిటీ లేదని, హామీలన్నీ గాలి మూటలేనని ఎద్దేవా చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పి.శంకర్రావు, కే సురేష్, బి.సుధారాణి, ఏ.జగన్మో హన్రావు, ఉపాధ్యక్షులు టీవీ రమణ, బి.సూర్యనారాయణ లు అంగన్వాడీల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం

విశాలాంధ్ర - చీపురుపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని చీపురుపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మీడియాతో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి మరియు చీపురుపల్లి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు మరియు జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు మీసాల వరహాలనాయుడు, చీపురుపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై. యస్. జగన్ మోహన్ పిలుపు మేరకు వైఎస్సార్‌సీపీ ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని చీపురుపల్లి మండల పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు, విద్యార్థులు, వారి తల్లితండ్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువత పోరుబాట పోస్టర్ను విడుదల చేస్తూ వారు విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలన కారణంగా'రాష్ట్ర వ్యాప్తంగా యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. మొత్తం రూ.3900 కోట్ల మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే ఈ బడ్జెట్‌లో కేవలం రూ.2600 కోట్లు కేటాయించడం దుర్మార్గం. అంటే విద్యార్థుల సంఖ్యను కూడా కుదించేందుకు ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోంది అని ఆరోపించారు.పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువులకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది అన్నారు. అయిదు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టడం రాక్షసత్వం అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీల నుంచి విద్యార్థులను వెళ్లగొడుతున్నారు. దిక్కుతోచని స్థితిలో చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కారు చోద్యం చూస్తోంది అన్నారు. పేద పిల్లలకు పెద్ద చదువులు సాకారం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఆనాడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చార ని, నిరుపేద ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో నాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ కు శ్రీకారం చుట్టారు అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైస్సార్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పతివాడ రాజారావు, అధికారుల శ్రీనుబాబు, దన్నాన జనార్దన్, బెల్లాన త్రినాద్, రఘుమండ త్రినాద్, ఇప్పిలి సూర్యప్రకాష్, గెరిడి రామదాసు, రేవల్ల సత్తిబాబు, కోరుకొండ దాలయ్య, ముళ్ళు పైడిరాజు, పాండ్రానికి వాసు, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, వైస్సార్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని నల్లబిల్లి పంచాయతీ శివారు చలుమూరువానిపాలెం గ్రామంలో జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు భార్య కీర్తి శేసులు వేచలపు రమణమ్మ జ్ఞాపకర్థంతో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేకువ జామునుండే స్వామి వారిని దర్శించుకొని పసుపు, కుంకాలు సమర్పించుకొని దూప,దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను,చెల్లించుకున్నారు.అలాగే ఉదయం 10గంటలకు గ్రామంలో రంగవల్లీల పోటీలు ఏర్పాటు చేయగా గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబర్చి అందంగా ముగ్గులను వేశారు.ఈ ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి కొట్టాన దేవి రూ. 1000లు గెలుసుకోగా, ద్వితీయ బహుమతి రూ.800లను బాధిరెడ్డి దీప గెలుసుకుంది. తృతీయ బహుమతి రూ.500లు రావాడ పావని గెలుసుకోగా విజేతలకు డీసీసీబీ మాజీ చైర్మన్ వి.వి చిన రామునాయుడు, సర్పంచ్ భోజంకిరామునాయుడు, చలుమూరి సన్యాసినాయుడు, మిగతా పెద్దలు చేతులు మీదగా నగదు బహుమతులను అందజేశారు. అనంతరం సాయంత్రం 5గంటలకు ఏర్పాటు చేసిన మహిళా కోలాటంఆకట్టుకుంది. అదే విదంగా రాత్రి 9గంటల నుండి సినీ డూప్స్ డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువతను ఉర్రూతలూగించింది.

ఎండల తీవ్రత నుంచి ఉపశమనానికి చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో ప్రస్తుత వేసవి కాలంలో రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశం వుందని, దీనిని దృష్టిలో వుంచుకొని ప్రజలకు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్లను, ఎంపిడిఓలను ఆదేశించారు. ముఖ్యమైన కూడళ్లలో చలివేంద్రాల ఏర్పాటు, నీడనిచ్చే షెల్టర్ల ఏర్పాటు, పశువులకు తాగునీటి సరఫరా, పనిప్రాంతాల్లో షామియానాలు, ప్రాథమిక చికిత్స కేంద్రాలు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతోను, వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్ వేసవిలో చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. మండలాల నోడల్ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో వేసవిలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్షించేందుకు వచ్చే వారంలో ఆయా మండలాల్లో సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్షించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు తగినంతగా అందుబాటులో వుండాలని ఆదేశించారు. వేసవిలో అగ్నిప్రమాదాలకు ఆస్కారం వున్న దృష్ట్యా అగ్నిమాపక యంత్రాలను సిద్ధంచేసి సిబ్బందిని అప్రమతంగా వుంచాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణ వైద్యం అందేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రక్తనిధితో పాటు ఇతర సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిసున్నామని, ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు, జిల్లా అధికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ చెప్పారు. రెడ్‌క్రాస్‌లో జీవిత సభ్యులుగా వివిధ వర్గాల వారిని చేర్పించడం ద్వారా అధికారులు కూడా యీ సంస్థ కార్యక్రమాల్లో భాగం కావచ్చని చెప్పారు. జిల్లా అధికారులు, తహశీల్దార్‌లు రెడ్ క్రాస్‌లో జీవితకాల సభ్యులను పెద్ద ఎత్తున చేర్పించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. తహశీల్దార్‌లు ఒక్కొక్కరు కనీసం 500 మంది జీవిత సభ్యులను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ భూముల క్రమబద్ధీరకణకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.30 జారీ చేసిందని, దీనిని వినియోగించుకొని భూముల క్రమబద్దీకరణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనేలా యీ జి.ఓ.కు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎస్.శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్‌లు మురళి, ప్రమీలా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

దారపర్తి పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని దారపర్తి పంచాయతీలో గల పల్లపు దుంగడ గిరిజన గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ రఘురాజు పర్యటించారు. కొంత కాలంగా ధారపర్తి పంచాయతి పరిధి లో గల పలు గ్రామాల్లో తట్టు వ్యాధి ప్రబలిన నేపథ్యంలో సోమవారం ఆయన ఇంటింటికి తిరిగి అక్కడి పరిస్థితులని అడిగి తెల్సుకున్నారు అక్కడ పని చేస్తున్న వైద్య సిబ్బందిని ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు గూర్చి ప్రశ్నించారు. మరియు అక్కడి రికార్డులు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం లో ఎప్పుడో కనుమరుగు అయిపోయిన తట్టు వ్యాధి లక్షణాలు మళ్ళీ కనిపించటం కొంత ఆందోళనగా ఉందని సిబ్బంది సరైన టైం కి ప్రతి చిన్నారికి 9నెలలకి ఒకసారి మరల 16 నెలలకి ఒకసారి ఎం.ర్ టీకా వెయ్యాలని ఇందులో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. కింద స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు సమిష్టిగా కృషి చేసి సరైన టైం కి టీకాలు వెయ్యాలని ఇందుకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెర్యలు తీసుకోవాలని తెలియజేసారు అలాగే గత కొన్ని రోజులగా ఆసుపత్రిలో ఉన్న రోగులు అందరు కోలుకొని డిశ్చార్జ్ అయ్యారని ప్రస్తుతం అంతా బాగానే ఉందని ఎమ్మెల్సీ తెలిపారు సిబ్బంది తగిన మందులు ఇంజెక్షన్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేసారు అనంతరం అక్కడ ఉన్న గవర్నమెంట్ స్కూల్ మరియు అంగన్వాడీని తనిఖీ చేసారు, పిల్లలకి మెనూ సరిగా అమలుచేస్తున్నారో లేదో అడిగి తెల్సుకున్నారు. రోడ్డు సరిగా లేనందున గిరిశికర గ్రామానికి ఎమ్మెల్సీ బైక్ పై వెళ్లారు. ఈ కార్యక్రమంలో ధారపర్తి మాజీ సర్పంచ్ ఎర్రయ్య, ఎంపీటీసీ దారగిరి, పెదకండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, నాయకులు మురళి రాజు, బోజంకి గోవింద్, వబ్బిన సతీష్, ఛామలపల్లి బుజ్జి, అప్పలరాజు, గనివాడ రవి ,ప్రసాద్, తదితర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ ఎల్లారమ్మ తీర్థ మహోత్సవాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని వెంకటరమణ పేట గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి మరియు శ్రీ ఎల్లారమ్మ తీర్థ మహోత్సవాలను ఈ నెల 11, 12, 13 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా 11వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటల నుండి అభరాంజనేయ స్వామి గుడిలో ఆంజనేయుడికి, ఎల్లారమ్మ గుడిలో ఎల్లారమ్మ దేవతకి ప్రత్యేక పూజలు నిర్వహించబడునని అదేవిధంగా సాయంత్రం బైటో భజన కార్యక్రమాలు నిర్వహించబడును అన్నారు. 12వ తేదీ బుధవారం మధ్యాహ్నం అన్న సమారాధన సాయంత్రం ఎడ్ల పరుగు పందాలు అదేవిధంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించబడునని తెలిపారు. 13వ తేదీ గురువారం ఉదయం ఎల్లారమ్మకి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం సాయంత్రం గుర్రపు పరుగు పందాలు, రాత్రి డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించబడునని ఈ కార్యక్రమాలన్నీ గ్రామ పెద్దలు మరియు ప్రజల సహకారంతో నిర్వహించబడుతున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

నారాయణ పబ్లిక్ పాఠశాలలో సావిత్రిభాయి పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల నారాయణ పబ్లిక్ పాఠశాలలో సోమవారం సావిత్రిబాయి పూలే 120వ వర్ధంతి వేడుకలను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది సావిత్రిబాయి - పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణ రావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఈమె ఆధునిక భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు అన్నారు. ఈమె బాలికల విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేసిన మహిళ అని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి చదువు ఒక్కటే ప్రధాన ఆయుదం అవి తలచి బాలబాలికలకు, స్త్రీలకు అనేక పాఠశాలలను స్థాపించిన మహోన్నత మైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యపుమానికి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే కు ఉత్తరాంధ్ర బీసీ సంఘం అధ్యక్షులు నడిపేన శ్రీనివాస రావు (జమ్ము శ్రీను), రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిపేన శశి భార్గవి ఆమె వర్ధంతి సందర్భంగా కలక్టరేట్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జమ్ము శ్రీను మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భావితరాల కు దిశ నిర్దేశం చేశారన్నారు.మహిళ లు తలెత్తి చూసుకునేలా ఎంతో కృషి చేశారన్నారు. సావిత్రి బాయి పూలే మొదటి ఉపాధ్యా యురాలిగా భర్త అడుగుజాడల్లో నడుస్తూ అణిచివేతకు గురి అయ్యిన బిసిల బాగుకు పని చేశారన్నారు. బిసిల బాగుకోసం ఐక్యత గా పోరాడటం చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందనీ దీంతో ఛలో బీసీ ఢిల్లి కార్య క్రమం చేపడుతున్నామని తెలిపారు. శశి భార్గవి మాట్లాడుతూ ఆవిడ ఆలోచన లు మనకు మార్గ నిర్దేశనం అని ఆ రోజుల్లో ఆడవారికి ఎలాంటి దుస్థితి నెలకొందో తెలుసునని అన్నింటిని జయించి బయటకు వచ్చి మహిళా లోకం కోసం పోరాటం చేసిందన్నారు. అప్పటి ఇప్పటికి మహిళా స్వాంత్ర్యం కోసం పోరాటం తప్పలేదున్నారు.నేడు కూడా మహిళలకు రిజర్వేషన్లు సక్రమంగా అమలు కాలేదనీతగినంత సహకారం మహిళలకు అందడం లేదన్నారు.ఇప్పటికీ మహిళల పై దాడులు, అణిచివేతలు జరుగుతున్నాయనీ వీటి సాధన కోసం ఢిల్లీలో ఈ నెల 12,13 తేదీల్లో మహిళల రిజర్వేషన్లకు కోసం పోరాటం చేస్తాం అన్నారు...అందరూ బయటకు వచ్చి కలిసి పోరాడి మహిళా హక్కులు సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కోరాడ రవి కుమార్, మల్యాడ బ్రహ్మం, ఆల్తి చిట్టిబాబు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనాల నుంచి పక్కా భవనాలకు మార్చాలి

ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : మన రాష్ట్ర బడ్జెట్‌లో మహిళలు, చిన్న పిల్లల సంక్షేమానికి రూ. 4,322 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే బడ్జెట్‌లో మరింత పెంచాలని సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం నుంచి మహిళల ప్రాతినిధ్యం గురించి ప్రస్తావిస్తూ, ప్రముఖ గాయని పి. సుశీల ఎన్నో పాటలు పాడి గుర్తింపు పొందారని, అలాగే ఇటీవల జార?ండ్‌లో జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మహిళలు మెడల్స్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రసూతి చిన్నపిల్లల హాస్పిటల్ (గోషా) సౌకర్యాలను మెరుగు పరచాలన్నారు. హాస్టళ్లు అద్దె భవనాల నుంచి పక్కా భవనాలకు మార్చాలన్నారు. 80% పూర్తయిన, 20% పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ భవనాలు వెంటనే పూర్తిచేయాలని కొనియాడారు. విజయనగరం కోటలో గల గర్ల్స్ హైస్కూల్‌ను మూసివేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేసారు.గత ప్రభుత్వ హయాంలో శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా హోం మంత్రి అనితని ఆలయంలోకి రానివ్వకుండా అడ్డుకోవడం జరిగిందని ఇలాంటి అన్యాయం ఇకపై ఏ మహిళకూ జరగకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. దిశా చట్టం దిశాహీనమైన చట్టంగా మిగిలిపోయింది అని ప్రస్తావించారు.

అమ్మవారి జాతర ఏర్పాట్లపై సీఐ ప్రత్యేక దృష్టి

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు : సిఐ అశోక్ కుమార్

విశాలాంధ్ర - రాజాం : శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరలో కీలకమైన మంగళవారం రోజున విఐపి లకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నటు సిఐ కె.అశోక్ కుమార్ వెల్లడించారు.ఆదివారం ఆలయం వెనుకవైపు నుంచి పెద్ద సంఖ్యలో రికమండేషన్లు కలిగిన వారంతా ఒకేసారి వచ్చేయడంతో వంద రూపాయల టికెట్ తీసుకునే ప్రత్యేక దర్శనం భక్తులకు అసౌకర్యం కలిగిన విషయం తెలిసిందే. గంటలకొద్దీ క్యూలైన్లలో వారంతా వేచి ఉండాల్సి వచ్చింది. ఆదివారం రోజునే ఈ విధంగా ఉంటే, మంగళవారం ఏ విధంగా ఉంటుందోననే చర్చ కూడా జరిగింది. ఈ నేపథ్యంలో సిఐ అశోక్ కుమార్ సోమవారం ఆలయంలోని క్యూలైన్లు ముఖ్యంగా వంద రూపాయల క్యూలైన్లు, విఐపిలు సిఫార్సులతో వచ్చే భక్తులు నుంచి రద్దీ ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యల గూర్చి ఈవో, కమిటీ సభ్యులతో చర్చించారు. ఎస్ఐ రవికిరణ్ తో కలిసి, విఐపి లకు దర్శనం కల్పించాలి.. అలాగని వారి నుంచి 'వంద రూపాయల టికెట్ ' కొనుగోలు చేసి క్యూలైన్ లో వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకూడదు అనే అంశంపై పరిశీలన చేసారు. ఈ మేరకు పలు ఏర్పాట్లు చేయించారు.

పని ఒత్తిడి తగ్గించండి

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో ఉన్న కార్యదర్శులుకు 39 రకాల పనులు అప్ప చెప్పు తుండడంతో పని ఒత్తిడితో తమకు తలకు మించిన భారం అవుతుందని సోమవారం పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిపి మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. సెలవ జనాల్లో కూడా సర్వేల రూపంలో పని అప్పచెప్పుతుండడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోని కావలసి వస్తుందని వారు వినతి పత్రంలో తెలిపారు. తమ సమస్యను తక్షణమే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావలసిందిగా వారు డిమాండ్ చేశారు. మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షులు జె.మురళీకృష్ణ ఉపాధ్యక్షులు ఎస్.రూపవతి జనరల్ సెక్రటరీ పి రాంబాబు కోశాధికారి ఇ. గౌరి నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు పోటెత్తిన అర్జీదారులు...ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు

వినతులను స్వీకరించిన కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు అర్జీదారులు పోటెత్తారు. ఎన్నికల కోడ్ ముగియడంతో, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ ఆర్యక్రమానికి అధికసంఖ్యలో వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఇన్‌ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి, కెఆర్ఆర్‌సి ఎస్‌డిసి మురళి వినతులను స్వీకరించారు. ఈ వారం మొత్తం 231 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకి సంబంధించి 173, పంచాయితీ శాఖకు సంబంధించి 15, డిఆర్‌డిఏకి సంబంధించి 11, మున్సిపాల్టీలకు 10, మిగిలినవి ఇతర శాఖలకు సంబంధించి వచ్చాయి.

ప్రత్యేక ఏర్పాట్లు : ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్ పోర్టికోవద్ద, వినతులను రిజిష్టర్ చేసే కౌంటర్ల వద్దా,గ్రీవెన్స్ సెల్ నిర్వహించే ఆడిటోరియం



వద్దా త్రాగునీరు అందుబాటులో ఉంచారు. విభిన్న ప్రతిభావంతులు ఆడిటోరియం చేరుకోవడానికి వీలుగా, పోర్టికో వద్ద వీల్‌ఛైర్‌ను ఏర్పాటు చేశారు. అర్జీదారులు క్యూలో నిలబడకుండా, వేచి ఉండటానికి ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేశారు. కూర్చున్నవారిని కలెక్టరేట్ సిబ్బంది వరుసల వారీగా లోపలికి పంపించారు. పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులకు వినతులను అందజేసే సమయంలో కూడా కూర్చొని తమ సమస్య చెప్పుకొనేందుకు వీలుగా లోపల కూడా కుర్చీలను ఏర్పాటు చేశారు. దీంతో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతులను అందజేయడానికి వచ్చినవారు ఈ ఏర్పాట్లపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

దివ్యాంగ జంటలకు అభినందనలు : ఆదర్శ వివాహం చేసుకున్న రెండు దివ్యాంగ జంటలను ఇన్‌ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి ఆశీర్వదించారు. శ్రీ విజయదుర్గా దివ్యాంగుల సంక్షేమ సంఘం, హెల్పింగ్ హేండ్స్ హిజ్రాస్ అసోసియేషన్ లు ఈ నెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రెండు విభిన్న ప్రతిభావంతుల జంటలకు వివాహం చేశాయి. గజపతినగరం మండలం కెంగువ గ్రామానికి చెందిన చింతా నారాయణ, రాజాపులోవకు చెందిన శ్రీసత్య, ఎస్.కోట మండలం వెంకటరమణపేటకు చెందిన వెంట సత్యఆచారి, నెల్లిమర్ల మండలం పూతికపేటకు చెందిన విజయలక్ష్మి వివాహం చేసుకున్నారు. ఈ రెండు జంటలను శ్రీనివాసమూర్తి ఆశీర్వదించారు. ఆదర్శ వివాహం చేసిన సంఘాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘాల గౌరవాధ్యక్షులు డి.కొండబాబు, సత్యనారాయణ, ప్రసాద్, రమ్య తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

కబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : సాంబయ్య

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ మండల పరిధిలో గల దళితులకు ఆదివాసీలకు ఇచ్చిన ప్రభుత్వ భూములు పెత్తందార్ల ఆక్రమణ నుండి తొలగించే భూమిలేని దళిత గిరిజనులకు పంపిణీ చేయాలని, ప్రభుత్వ చెరువులు అమ్మి గారి కోనేరు గట్టు వద్ద కొంతమంది రాజకీయ నాయకుల ప్రమేయంతో పక్క భవనాలు నిర్మించారని, పక్షుల బంద, కిచిడీ బంద, గుర్రాల కోనేరు, మండల పరిధిలో భూబందరవలస, గొర్ల సీతారాంపురం, అలజింగ్ చుట్టి చెరువు తదితర చెరువులు ఆక్రములకు గురయ్యాయని చర్యలు చేపట్టాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన నేటి వరకు చర్యలు చేపట్టలేదని 15 రోజుల్లో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ చెరువు గర్భాలను కబ్జా చేసి కోట్లాది రూపాయలకు అమ్మకాలు చేసిన భూములపై సమగ్ర దర్యాప్తు చేపట్టి తక్షణమే వారిని ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. సిబిఎం బాలిక ఉన్నత పాఠశాల భూములు రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి పేద ప్రజల కోసం ప్రభుత్వం పాఠశాల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసిన రిజిస్ట్రేషన్‌లపై జ్యుడీషియల్ కమిషన్ వేసి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. దళిత, ఆదివాసీలకు ప్రభుత్వం మూడు ఎకరాల భూమిని తక్షణమే పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వము గృహ మంజూరులో దళిత ఆదివాసీలకు గృహాలు నిర్మించి ఉచితంగా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ భూములను పెత్తందారులు ఆక్రమణ చేసి కోట్లాది రూపాయలు విలువ చేసిన భూములను స్వాధీనం చేసుకున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.అనంతరం బొబ్బిలి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

రాష్ట్రం ఆర్థిక విధ్వంసంలో కూరుకుపోయి ఉంది

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - పాయకరావుపేట : గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రం ఆర్థిక విధ్వంసంలో కూరుకుపోయి ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నక్కపల్లి మండలం, గొడిచర్ల జంక్షన్ వద్ద జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు జన సైనికులు, వీర మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిజెపితో పొత్తు ఎందుకని చాలామంది అభిప్రాయ వ్యక్తం చేశారని, అయితే బిజెపితో పొత్తు కారణంగానే ఎలమంచిలి నియోజకవర్గంలో లక్ష కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు వస్తున్నాయని, బిజెపితో పొత్తు కారణంగానే పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయించారన్నారు. గత ప్రభుత్వం రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వడం మానేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 33 లక్షల 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.7,820 కోట్లు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 13,371 పంచాయితీల్లో ఒకేరోజు గ్రామ సభలు ఏర్పాటు చేసిన ఘనత, 4000 కిలోమీటర్ల రోడ్లు వేయించిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, కూటమి ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. గతంలో పార్టీ ఆవిర్భావ సమావేశాలకు అన్ని రకాల అడ్డంకులు వచ్చేవని, 12వ ఆవిర్భావ సమావేశం పండుగ

వాతావరణంలో విజయవంతమవుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల 31 వేల పార్టీ సభ్యత్వ నమోదు జరిగిందని, ప్రమాదవశాస్తూ మరణించిన జన సైనికులకు రూ.240 కోట్లు పంపిణీ చేసామని తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు 1400 మందికి రూ. 5 కోట్లు పంపిణీ చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ ఇంచార్జ్ గా ఉన్న గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో 14,355 పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు జరిగిందన్నారు. అవమానాలకు ఎదుర్కొని నిలబడ్డ పార్టీ జనసేన అని, జన సైనికులను, వీర మహిళలను గౌరవించుకోవడం కోసమే పార్టీ ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాసరావు, సుందరపు విజయ్ కుమార్, వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, కోన తాతారావు, బాబు, తోట నగేష్, గెడ్డం చైతన్య, వెలగా సుధాకర్, దేవవరపు రఘు, జగ్గన్న దొర, వల్లి దుర్గారావు, ఆచంట దొర, విశాఖ, అనకాపల్లి జిల్లాలోని నియోజక వర్గాల ఇంచార్జ్‌లు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : 2024 -25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుందని, ఈ క్రమంలో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని అడ్మిన్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సచివాలయాల వారీగా వసూలు చేసిన పన్ను వివరాలను పై సమీక్షించారు.పన్ను వసూళ్ళలో అలసత్వం వహిస్తున్న కార్యదర్శులను మందలించారు. ప్రతి ఒక్కరు మరో 20 రోజులు పాటు కృషిచేసి లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఖాదర్ బాబా దర్బార్‌లో రంజాన్ మాస 9వ రోజు ఇఫ్తార్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : పవిత్ర రంజాన్ మాస పర్వదినాన్ని పురష్కరించుకుని హుజూర్ హజరత్ సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి బాబా సయ్యద్ ఖాదర్ అవులియా వారి దర్బార్ లో ఖాదర్ షా దర్గా దర్బార్ ముతవల్లి(ధర్మకర్త) మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ(ఖలీల్ బాబు) సారధ్యంలో రంజాన్ 9వ రోజు ఇఫ్తార్ విందు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లీం సోదరులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు, బాబా భక్తులకు ఖలీల్ బాబు తనయుడు ముహమ్మద్ అహమ్మద్ బాబు ఆధ్యాత్మిక భావనతో ఇఫ్తార్ విందు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితుడు కె శ్యామను అరెస్టు చేసి కోర్టు నందు ప్రవేశపెట్టామని సీఐ వి నారాయణమూర్తి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ గ్రామానికి చెందిన కె శ్యామ్ 2023 సంవత్సరం మే నెలలో హెూండా సిటీ కారులో 60 కేజీల గంజాయితో దొరికిన కేసులో ప్రధాన నిందితుడు ఇతను సోమవారం విశాఖపట్నం వెళ్తున్నట్టు రాబడిన నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ కోట ఆర్టీసీ బస్టాండ్ లో పట్టుకొని కోర్టులో ప్రవేశపెట్టామని ఆయన తెలిపారు. గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న మరియు గంజాయి సప్లై చేసిన నిందితులను తప్పకుండా అరెస్టు చేస్తామని ఆయన అన్నారు.

సమస్య తీరినా... పూడ్చని గుంత

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : నగరంలోని అంబటి సత్రం నుంచి రాజారావు మేడ దారి లోని కోవెల వద్ద మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని మూడు నెలల క్రితం గొయ్యి తీశారు. సమస్య తీరినప్ప టికీ గుంతను మాత్రం పూడ్చలేదు. రాత్రి వేళల్లో ప్రమా దాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిని ఇటీవల విస్తరించి బీటీ దారి నిర్మించారు. అక్కడ పరిశీలించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

ఆశీలు వసూళ్లకు వేలం ఖరారు

విశాలాంధ్ర - విజయనగరం : 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నగరపాలక సంస్థ పరిధిలో రోడ్డు మార్జిన్ ఆశీలు వసూలు చేసుకొనుటకు గుత్తకు ఇచ్చు హక్కులకై నిర్వహించిన బహిరంగ వేలంపాట 34 లక్షలకు ఖరారు అయినట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు సహాయ కమిషనర్ కే. అప్పలరాజు చాంబర్లో నిర్వహించిన బహిరంగ వేలంపాటలో మొత్తం ముగ్గురు పాటదారులు పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా రోడ్డు మార్జిన్ ఆసీలు వసూలుకై నిర్వహించిన బహిరంగ వేలంలో ఖరారైన మొత్తాలను సరాసరి చేయగా 22,74, 666 రూపాయలుగా నిర్ణయించి, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 23.50 లక్షల రూపాయలను సర్కారు వారి పాటగా నిర్ణయించి అందుపై నిర్వహించిన బహిరంగ వేలంపాట నందు పాల్గొన్న పాటదారులలో 34 లక్షల రూపాయలు హెచ్చుగా పాడిన గేదెల చంద్రశేఖర్ ఆశీలు వసూలు చేసుకొనుటకు గుత్త హక్కులను ఖరారు చేయు విషయమై గౌరవ కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు ఉంచబడునని కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. సంవత్సర కాలంపాటు నగర పరిధిలో రోడ్డు మార్జిన్ ఆశీలు వసూలుకై వారికి అవకాశం ఉంటుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే తరహా వేలంపాటలో 23.50 లక్షలు మాత్రమే వేలంపాట ఖరారు కాగా ఈసారి 11.50 లక్షల రూపాయలు అదనపు ఆదాయం వచ్చినట్లు కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు వినతులు

విశాలాంధ్ర - విజయనగరం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం రెండు వినతులు వచ్చాయి. విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కమిషనర్ పల్లి నల్లనయ్య హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకటి, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఒకటి వినతులు వచ్చాయి. వాటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాల అధిపతులకు ఆదేశించామని చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో ప్రతి ఒక్కరు ఆస్తి, ఖాళీ స్థలములు పన్నులు, కుళాయి చార్జీలు, డిఎన్డీఓ ట్రేడ్ లైసెన్సులను తక్షణమే చెల్లించాలని ప్రజలకు సూచించారు. నగరాభివృద్ధికి ప్రజలు చెల్లించిన పన్నులే ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ టి. రాయల్ బాబు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర - మెంటాడ : విద్యార్థులకు నాణ్యమైన అందించాలని మండల విద్యాధికారి - 2 యువీఎస్ శివాజీ వర్మ వంట ఏజెన్సీలను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రము గల మెంటాడ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి - 2 మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వండిపెట్టిన భోజనానికి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వంట ఏజెన్సీలపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయశాఖ ఏసీ

విశాలాంధ్ర - రాజాం : దేవాదాయశాఖ విజయనగరం ఏసీ శిరీష సోమవారం రాజాంలోని శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం జరుగనున్న ప్రధాన ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేసారు. ఆమె వెంట చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్ హాజరయ్యారు. ఈవో మాధవరావు, తదితరులు ఉన్నారు.

కిమిడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ విక్రాంత్

విశాలాంధ్ర - వంగర : మండల వైస్ ఎంపీపీ, వైసీపీ నాయకులు తలగాం గ్రామానికి కిమిడి ఉమా మహేశ్వరరావు మాతృమూర్తి కీర్తి శేషులు అమ్మడమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. ఈ మే మరణించడం తో సోమవారం ఎంఎల్ సీ పాలవలస విక్రాంత్ తలగాంలో వారి నివాసానికి వెళ్లిఅమ్మడమ్మ కుటుంబ సభ్యులనుపరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంట వంగర ఎంపీపీ ఉత్తరావిల్లి సురేష్ ముఖర్జీ జడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన్ రావు రుషింగి సర్పంచ్ ప్రతినిధి ఎలకల శ్రీనివాసరావు, కొప్పర ఎంపీటీసీ సభ్యులు కిమిడి తాతబాబు, మగ్గూరు సర్పంచ్ పొలి రెడ్డి రమేష్, వంగర సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధి కడగల పారి నాయుడు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తులను ఆకట్టుకున్న ప్రవచనాలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : పట్టణంలోని రింగ్‌రోడ్ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలోని ఆశ్రిత వేదికపై గత అయిదు రోజులుగా జరుగుతున్న నిష్కామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రవచనాలు భక్తులను ఆకట్టున్నాయి. ప్రచకులు అరుణా జీచే భగవద్గీతలోని కర్మయోగం పై ప్రవచనాలలో మూడవరోజు తామసి, రజో, సత్వగుణాలవలన కోరికలనే శత్రువులను ఏవిధంగా నాశనంచేసి ఆత్మదర్శనం చేసుకోగలరు అన్నవిషయం పై ప్రవచనం చేసారు. ఇరువురు విద్యార్థులు భగవద్గీత లోని అలవోకగా పఠించిన శ్లోకాలకు సోదాహరణంగా వివరించారు. ఆధ్యాత్మిక ప్రవచకులు అరుణాజీని శ్రీనివాస సేవా సంఘం కార్యదర్శి చెరుకూరి శ్రీధర్, ధవళ సర్వేశ్వరరావు, సేవా సంఘం సభ్యులు ఉచిత రీతిని సన్మానించారు.. ఈ కార్యక్రమానికి వందలాది భక్తులు హాజరయ్యారు. కార్యక్రమాలకుముందు నిష్కామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకీర్తనలు గానం చేసారు.

పని ఒత్తిడి తగ్గించాలి

విశాలాంధ్ర - తెర్లాం : తెల్లాం ఎండీఓ ఆర్ రాంబాబు నీ గ్రామ కార్యదర్శులు పలువురు సోమవారం తన కార్యాలయంలో కలిసి గ్రామ కార్యదర్శులుగా గ్రామాల్లో మా విధులు కాకన్నా ఆదరణ పో బాధితులు పనులు గొప్ప చెబుతున్నారని అన్ని శాఖలు పనులు మాతో చేయించుకోవడం తో మాకు పని ఒత్తిడి తీవ్రంగా ఉందనే తమరు ఎండిఓగా మాపై దృష్టి పెట్టి పని ఒత్తిడి మాకు తగ్గించేటట్టు చూడాలని గ్రామ కార్యదర్శులు కోరారు ఎండిఓ ఆర్ రాంబాబు మాట్లాడుతూ మీరిచ్చిన ఈ వినతి పత్రం సమస్యలపై ఉన్నతాధికారులకు పంపిస్తారని గ్రామ కార్యదర్శి తో ఎండిఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెర్ల 1 వన్ కార్యదర్శి టు కార్యదర్శి కోనాయి వలస కార్యదర్శి వారితోపాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

బీసీ,ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రరావుకు సన్మానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బీసీ ఓబీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాయకుని రామచంద్రరావుకు ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బలివాడ బాల భాస్కరరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అనేక ఉద్యోగ సంఘాల్లో సేవలు అందించిన రామచంద్రరావుకు సన్మానం చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మానందం 26 జిల్లాల కార్యవర్గ సభ్యులతో పాటు పక్కి భూషణ్ రావు, వై. శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రక్షణే ఎన్డీయే కూటమి లక్ష్యం : రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

టెక్నాలజీ ఉపయోగించి గంజాయి సాగు రవాణా లేకుండా ఉక్కుపాదం

విశాలాంధ్ర - నక్కపల్లి : రాష్ట్రంలో మహిళా రక్షణే ఎన్డీయే కూటమి లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రతి ఇంట్లో అమ్మ ఒక పోలీస్ అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ మేరకు సోమవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజి వరకు మాదవ ద్రవ్యాల నిర్మూలన ర్యాలీకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాటు, జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్, విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హాజయ్యారు. ఈ ర్యాలీలో భాగంగా ఓ మహిళా మేలుకో స్త్రీ శక్తి తెలుపుకో అంటూ విద్యార్థినీలు నినాదాలు చేసారు . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు ఎన్‌టిపిసి సహకారంతో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ మహిళా చట్టాలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించే ప్రచార వాహనాన్ని, శక్తి బీట్ వాహనాలు, డ్రోన్స్ మంత్రి ప్రారంభించారు. ఈ మేరకు నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అనకాపల్లి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో మాదవ ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళా రక్షణే ఎన్డీయే కూటమి లక్ష్యాంగా పనిచేస్తుందని, పోలీసులు ప్రజలకు అనునిత్యం ధైర్యాన్ని ఇస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసామని, టెక్నాలజీ ఉపయెగించి గంజాయి సాగు, రవాణా లేకుండా ఉక్కుపాదం మోపుతున్నామని, ఈ ఆరు నెలల కాలంలో గంజాయి కేసుల్లో సుమారు 500 మంది అరెస్టు చేసామని అన్నారు. ఏజన్సీలో గంజాయి సాగు పూర్తి తగ్గింది, వేల మంది విద్యార్థులకు డ్రగ్స్, గంజాయిపై అవగాహన కల్పిస్తున్నామని, విద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవందన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం శక్తి టీములు రంగంలోకి దిగాయని, ఆడపిల్లలు ప్రతి ఒక్కరు శక్తి యాఫ్ డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. మహిళాలకు ఎటువంటి ఆపద వచ్చిన 112 కు ఫోన్ చేస్తే, 15 నుండి 20 నిమిషాల్లో శక్తి టీమ్ మీ ముందు ఉంటుందన్నారు. ఆడపిల్లలతో పాటు మగ పిల్లలను కూడా జాగత్రగా భద్రత పెంచాలిని, మగ పిల్లలు క్రమశిక్షణతో పెరిగినప్పుడే నేరాలు తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రతి ఇంటో అమ్మ ఒక పోలీస్ అని, గంజాయి కేసుల్లో పట్టుబడితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుపుదల చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో లక్ష సిసి ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీనివాసరావు, సిఐ కె.కుమారస్వామి, టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరు పాల్గొన్నారు.